

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# గడువులోగా అనుమతులు ఇవ్వాలి : పేట జిల్లా కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్, జనవరి 7 ప్రభాతవార్త :** జిల్లా పరిశ్రమల శాఖకు దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత గడువులోపు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన టీజీ ఐపాస్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నెల నెలా క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. చివరగా టీజీ ఐపాస్ సమావేశం ఎప్పుడు జరిగిందని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. సమావేశపు ఎజెండాలోని వివిధ అంశాల గురించి పరిశ్రమల శాఖ జీఎం మహేశ్వర్ కలెక్టర్ కు వివరించారు. టీజీ ఐపాస్ కింద గత నవంబరు 7వ తేదీ నుంచి ఈ నెల 6 వరకు పరిశ్రమలకై 14 అనుమతుల కోసం సంబంధిత శాఖలలో దరఖాస్తు చేసుకోగా వాటిలో 9 అనుమతులు మంజూరయ్యాయని, 2 ప్రాసెస్ లో ఉన్నాయనీ, ఒకటి తిరస్కరించబడిందని,మిగతా 2 అభ్యంతరాలు ఉన్నాయని జీ.ఎం. తెలిపారు. అలాగే టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ లకు చెందిన 17 దరఖాస్తుదారులకు సబ్సిడీ మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్టీవో మేఘాగాంధీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కిరణ్, ఐపీవో నర్సింగ్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్‌కుమార్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారి, సబ్ రిజిస్ట్రార్ రామ్‌జీ, భూగర్భ జల శాఖ సీనియర్ అసిస్టెంట్ చైతన్యకుమార్, అగ్నిమాపక శాఖ అధికారి సురేష్ రెడ్డి, మైనింగ్ శాఖ ప్రతాప్ రెడ్డి, కమర్షియల్ టాక్స్ అధికారి తాజుద్దీన్, కార్మిక శాఖ అధికారి తిలక్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి రైతులకు మహర్దశ

- త్వరలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు
- స్వర్గీయ జైపాల్ రెడ్డి కృషివల్లే తెలంగాణ వచ్చింది
- వేల కోట్లు ఖర్చు చేసి పనులు చేయలే
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**కల్వకుర్తి, జనవరి 7 ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గ రైతాంగానికి మహర్దశ రానుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పాలకులు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పేరుతో వేలకోట్ల రూపాయలను ఖర్చు చేసి పనులను పూర్తి చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా కల్వకుర్తి, వెల్దండ, మాడుగుల మండల అసంపూర్తిగానే నీళ్ల వచ్చాయని పాలమూరు-రంగారెడ్డి ద్వారా పూర్తిస్థాయిలో నియోజకవర్గానికి సాగునీరు అందుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా 14 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్వపు పాలమూరు జిల్లా వాసి కాబట్టే పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేసేందుకు ఆయన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించిన స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి పేరు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పెట్టడం ఈ ప్రాంతానికి గర్వ కారణమని ఎమ్మెల్యే అన్నారు.

**కేఎల్ఐ కాల్వ అసంపూర్తి పనులు పూర్తి చేస్తా...**

కల్వకుర్తి ఎత్తిపోతల కాలువ పనులను గత పాలకులు అసంపూర్తిగా వదిలివేశారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కాల్వలో వరదలు పెరిగినప్పుడు ఎక్కడికక్కడే కాలువల కండ్లు పడుతున్నాయని, గేట్ వాల్లు సరిగ్గా లేవని ఆయన పేర్కొంటూ రానున్న సీజన్ నాటికి మరమ్మత్తులను పూర్తిస్థాయిలో చేసి రైతులకు సమస్యలు రానివ్వకుండా చూస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్ కుమార్, యెన్నం భూపతి రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్‌యాదవ్, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, పలు మండలాల నాయకులు బట్టు కిషన్ రెడ్డి, నరసింహ, శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు షాన్‌వాజ్ ఖాన్, రమాకాంత్ రెడ్డి తదితరులున్నారు.

# పల్లె దవఖానలు ప్రారంభోత్సవం

**బిజెపి వర్సెస్ కాంగ్రెస్ నేతల హోరాహోరి నినాదాలు**

**పల్లె దవఖానాల ప్రారంభంలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ**



పల్లె దవాఖానను ప్రారంభించిన ఎంపి డికె అరుణ

**మద్దూర్, జనవరి 7 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని మంగళవారం జాదరావు పల్లి, రేనివట్ల గ్రామాల్లో పల్లె దవాఖానాలను ప్రారంభించారు. రేనివట్ల గ్రామంలో బిజెపి వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టు కార్యకర్తలు హోరాహోరీ నినాదాలు చేసుకున్నారు. పోలీసులు అధికారపార్టీకి సానుకూలంగా, బిజెపి పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నట్టు బిజెపి కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. సుమారుగా 30 నిమిషాల పాటు నువ్వా నేనా అన్నట్టు హోరావూరిగా నినాదాలు చేసుకుంటూ పల్లె దవాఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి డికె అరుణ మాట్లాడుతూ అందరికి వైద్యం అదే మన ప్రధాని మోదీ లక్ష్యమని అన్నారు. ఇక్కడ స్థానికులకు అవసరపై ఎమర్జెన్సీ వైద్యం అందించనున్నామని, మొత్తం 259 గ్రామ పంచాయతీలలో 59 పల్లె దావఖానాలు అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో వైద్య సౌకర్యాలు అందుబాట్లోకి తీసుకొచ్చామని వెంటనే అందుబాటులోకి వచ్చేలా అధికారులు చొరవ చూపాలన్నారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం, ఇతర లోపాలు గుర్తించి మందులు ఇస్తారని, ఆశావర్కర్లు 1000 మంది ఆరోగ్య సలహాలు సూచనలు చేస్తారని, పల్లె దవాఖానాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మరియు నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మైసమ్మ జాతర

**జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**



మైసమ్మ జాతరకు హాజరైన ప్రముఖులు, నాయకులు

**నవాబుపేట,జనవరి 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఫతేపూర్ మైసమ్మ దేవత జాతర బ్రహ్మోత్సవాలు ఆఖరి రోజు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఐదురోజులపాటు నిర్వహించబడిన ఈ జాతర బ్రహ్మోత్సవాలను సాంప్రదాయబద్ధంగా భక్తుల కోలాహలం మధ్య దేవస్థానం పాలకవర్గం చైర్మన్ తిప్పిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, పాలకమండలి సభ్యులు, గ్రామస్తుల ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో మైసమ్మ జాతరను వైభవోపేతంగా జరిపించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బాజా భజంత్రీలు, డప్పుల దరువుల శివసత్తుల దరువుల మధ్య జడ్చర్ల శాసనసభ్యులు ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి మాజీ అధికార ప్రతినిధి సుశాంత్ రెడ్డి మూడు గంటలకు బోనాలు సమర్పించుకునే సమయంలో ఆలయానికి విచ్చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను పుచ్చుకున్నారు. భక్తులు కుంకుమ, పట్టు వస్త్రాలను కానుకలను అమ్మవారికి సమర్పించుకున్నారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఉండేలా దీవించాలని మైసమ్మదేవతను కోరుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు,నవాబుపేట మండలం నాయకులు ప్రజా ప్రతినిధులు భక్తులు పాలకమండలి సభ్యులు, గ్రామ ప్రముఖులు, అమ్మవారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మైసమ్మ జాతరను విజయవంతంగా నిర్వహించారు.

# డిస్ట్రిక్ట్ ఎక్స్‌పోర్ట్ యాక్షన్ ప్లాన్‌ను తయారు చేయండి :కలెక్టర్



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్

**నారాయణపేట టౌన్, జనవరి 7 ప్రభాతవార్త :** డిస్టిక్ ఎక్స్ పోర్ట్ యాక్షన్ ప్లాన్‌ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో డిస్ట్రిక్ట్ ఎక్స్‌పోర్ట్ యాక్షన్ ప్లాన్ పై జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ప్రిన్సిపల్ ప్రైవేట్ సెక్రటరీ కెవిఎస్ శైలజ, లాజిస్టిక్

-మిగతా3లో..

# అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

- విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు ప్రోత్సహించాలి
- విద్యతోపాటు సంస్కారం నేర్పించాలి
- మహబూబ్‌నగర్ జిల్లా ఇన్ చార్జ్ మంత్రి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహ
- అట్టహాసంగా రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన
- హాజరైన 33జిల్లాల విద్యార్థులు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జి మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్సీలు ఏవియన్ రెడ్డి, దామోదర్ రెడ్డి





**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 7 ప్రభాతవార్త:** ఆలోచనలతోనే ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని, వీటిని గుర్తించి ప్రోత్సహించేది తల్లిదండ్రులతో పాటు గురువులేనని జిల్లా ఇంఛార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి సేజ్ లోని ఎస్‌వికెఎం ఇంటర్నేషనల్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో 33 జిల్లాల నుండి వచ్చిన ప్రదర్శనలు మంత్రి తిలకించి విద్యార్థులను ఆవిష్కరణల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టి జాతీయ స్థాయిలో రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలోను సైన్స్ ప్రయోగశాలలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన సౌకర్యాలు సమకూరుస్తుందని అన్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తోందని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సంస్కారాన్ని అందించాలని సమాజానికి ఇవ్వాలన్న భావనను కలిగించాల్సిన అవసరముందన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, కలెక్టర్ విజయేంద్ర బోయి

విద్యార్థులు చక్కని ఆవిష్కరణలు రూపొందించారని ఆహారం ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, సహజ వ్యవసాయం వంటి ప్రధాన అంశాలపై విద్యార్థులు ఆలోచనలకు పదను పెట్టి ప్రయోగాలు రూపొందించారని అన్నారు. మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త అబ్దుల్ కలామ్ అన్నట్లు కలలు గనాలి కలలను సాకారం చేసుకోవాలని అన్నారు. యువ శాస్త్ర వేత్తలు ప్రదర్శనలు భవిష్యత్ తెలంగాణ కు దిక్సూచి కావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి మాట్లాడుతు పాఠశాలల్లో సైన్స్ ప్రయోగశాలలు ఉండాలని అన్నారు. గ్రామీణ విద్యార్థులు ఆవిష్కరణలు అద్భుతంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆవిష్కరణలను ప్రోత్సహించేందు కోసం వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు 33 జిల్లాల నుండి 861 ప్రదర్శనలు వచ్చాయన్నారు. విద్యార్థుల ఆవిష్కరణలకు పెటెంట్ హక్కు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన ప్రదర్శనలు రాష్ట్ర స్థాయిలో ప్రదర్శన చేస్తున్నట్లు,33 జిల్లాల నుండి సుమారు 2000 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటున్నట్లు తెలిపారు రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు పాలమూరు జిల్లాకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తునట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. నిత్యజీవితంలో ఉపయోగపడే అద్భుత ఆవిష్కరణలు వైజ్ఞానిక ప్రదర్శనలో ఆవిష్కృతం చేస్తున్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు రూపొందించిన డిజిటల్ కాంటెంట్ పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మైనార్టి కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఎస్పీ జానకీ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్‌కుమార్, ఎస్‌సిఆర్‌టి డైరెక్టర్ రమేష్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెంచుపెంటలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

- చెంచుల ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక, విద్యా స్వావలంబనకు ప్రత్యేక చర్యలు
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 7 ప్రభాత వార్త:** మంగళవారం హైదరాబాద్ రాజభవన్ నుండి గవర్నర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్‌కి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నల్లమల ప్రాంత చెంచు పెంటల్లో నివసించే చెంచుల జీవన స్థితిగతులు, ఆర్థిక జీవన విధానంలో సమూల మార్పులను తీసుకురావడానికి రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న చెంచుపెంట గ్రామాల చెంచు ప్రజలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అవసరమైన వనరులను సమకూరుస్తూ ఆర్థికంగా,విద్యాపరంగా వారి కుటుంబాలను మెరుగుపరిచేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 2022లో నాగర్కర్నూల్ జిల్లా మన్ననూర్ మండలంలోని అప్పాపూర్ పెంట గ్రామపంచాయతీ పరిధిలో గల ఎనిమిదిచెంచుపెంటలు రాంపూర్ పెంట,అప్పపూర్ పెంట,బౌరాపూర్, మల్లాయపల్లి, పుల్లయ్యపల్లి, మేడిమల్కల, సంగిడి, గుండాల. పెంటలను గవర్నర్ దత్తత తీసుకోవడం జరిగిందని,ఈ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రధానంగా సోలార్ వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు,తాగునీటి సమస్యల పరిష్కారానికి అనేక చర్యలు తీసుకున్నామన్నారు. చెంచు పెంటలలోని బాల బాలికల కొరకు అంగన్వాడి కేంద్రాల మరమ్మత్తులతో పాటు పాఠశాలల అభివృద్ధి చేపట్టామని విద్యా ప్రాధాన్యత దృష్ట్యా మొబైల్ స్కూల్ ఏర్పాటు చేశామని వివరించారు. చెంచు ప్రజల వ్యవసాయ అవసరాల కోసం రోడ్డు మార్గాలను అభివృద్ధి చేశామని, చెక్ డ్యామ్ నిర్మాణాల ద్వారా నీటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసినట్లు, రాంపూర్ పెంటలో బావి నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. ఆర్థిక అభివృద్ధి కోసం పశుసంపద, పెరటి కోళ్లపెంపకం, అడవి ఉత్పత్తులైనా, తేనె ఔషధ మొక్కలు, తదితర వాటి కొరకు కిరాణా కొట్ల నిర్వహణ వంటి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా చెంచు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు చెంచు ప్రజల సంక్షేమానికి దోహదపడతాయని, మరిన్ని పథకాలు అమలు చేసేందుకు కృషి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గవర్నర్ ప్రిన్సిపాల్ సెక్రటరీకి తెలియజేశారు.

# తెలంగాణ రైతును రాజును చేశాం

**కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం**

**భూమిలేని నిరుపేదలకు సైతం రైతు భరోసా**

**వనపర్తి శాసన సభ్యుడు తూడి మేఘా రెడ్డి**



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి జనవరి 7 ప్రభాతవార్త:** తెలంగాణ రైతులను రాజుగా నిలబట్టేందుకు 2 లక్షల రుణమాఫీ, 32 లక్షల రైతులకు, 22 వేల కోట్లతో పూర్తి చేశామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 473 మంది లబ్ధిదారులకు రూ. 1 కోటి 12 లక్షల 47 వేల 500 విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను, 215 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 15 లక్షల 24 వేల 940 విలువగల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల విలువ గల ఆరోగ్య శ్రీ పథకం, 200 యూనిట్ల విద్యుత్ ఉచితం, 500 కే వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రైతురుణమాఫీ లాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ లోనే అమలు అయ్యాయని అన్నారు. మరి కొద్ది రోజుల్లోనే వ్యవసాయోగ్యమైన సాగుభూమికి ప్రతి ఎకరాకు, భూమి లేని నిరుపేదలకు సైతం ఎకరాకు రూ 12000 చొప్పున అందజేయనున్నామని ఆయన తెలిపారు. ఐదు సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఈ క్రమంలోనే ఆర్టీసీ బస్సుల కొనుగోల్ల లోను విద్యార్థులకు బట్టలు కుట్టడంలోనూ వంట చేసే కార్యక్రమాలను మహిళలను భాగస్వామ్యం చేస్తుందని వివరించారు. వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటికే 673 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే చెప్పారు. జిల్లా కేంద్రంలో ఇప్పటికీ సొంత భవనాలు లేని ప్రభుత్వ కార్యాలయాలు ఎన్నో ఉన్నాయని, వాటన్నింటికీ సొంతభవనాలు నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. ఎలక్షన్ సమయంలో చెప్పినట్లుగానే తాను నిజాయితీగా నికార్సైన నాయకుడిగా పని చేస్తానని తప్పు చేస్తే చూపించాలని తలవంచుకొని పనిచేస్తారని అన్నారు. గత ప్రభుత్వపాలనలో క్యాంపు కార్యాలయంలోకి ఎవరిని కూడా అనుమతించేవారు కాదని,నేడు క్యాంపు కార్యాలయంలో పండగ వాతావరణం నెలకొనడం సంతోషకరంగా ఉందని ఆనదం వ్యక్తం చేశారు. రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి బలపరిచే అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని, ఇతర వారికి అవకాశం ఇస్తే అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మన అభ్యర్థులను గెలిపించేందుకే కృషిచేయాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా మండలాల వారీగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి మహిళలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్, కారు ఢీ..

**నలుగురికి తీవ్ర గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం**



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు, గాయపడ్డ బాధితులు

**దేవరకద్ర,జనవరి 7 ప్రభాతవార్త :** దేవరకద్ర మండలం పెద్ద గోప్లాపూర్ వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈవిధంగా ఉన్నాయి. కర్ణాటకకు చెందిన కొంతమంది కారులో మరికల్ వైపు వెళ్తుండగా మహ బూబ్‌నగర్ వైపు వెళ్లే టిప్పర్ ఎదురుగా వచ్చి ఢీకొంది. ఈప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలాలు చేరుకుని క్షతగాత్రులలో చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పెద్ద గోప్లాపూర్ వాసులు వెంటనే వచ్చి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించే విషయంలో పోలీసులకు ఎంతగానో సహకరించి మానవత్వాన్ని చాటుకున్నారు. గాయపడ్డ వారందరూ కోమాలోకి వెళ్లడంతో వారి పూర్తి వివరాలు తెలియ రాలేదు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే యెన్నం



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి7 ప్రభాతవార్త:** వార్త తెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండర్ 2025 ను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం వార్త దినపత్రిక ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సతీష్ కుమార్‌రెడ్డితోపాటు జర్నలిస్టులతో కలిసి ఎమ్మెల్యే క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తా తెలుగు జాతీయ దినపత్రిక 28 ఏళ్లుగా పత్రికా రంగంలో లక్షలాది కథనాలు రాసి ప్రజాపక్షాన నిలబడుతూ వస్తున్నదని అభినందించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా కొనసాగుతూ నిజాలను నిర్భయంగా తెలుపుతున్నందుకు యాజమాన్యాన్ని జర్నలిస్టులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు బసవరాజ్, ఆంజనేయులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేయండి



పామపురంలో ఇండ్లను పరిశీలిస్తున్న కలెక్టర్

**కొత్తకోట జనవరి 7 ప్రభాతవార్త :** వివిధ స్థాయిల్లో అసంపూర్తిగా ఉన్న రెండు పడకల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కొత్తకోట మండలం పామాపురం గ్రామంలో గత ప్రభుత్వ హయంలో మంజూరు అయి అసంపూర్తిగా మిగిలిపోయిన రెండు పడకల ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కల్టర్ మంగళ వారం పరిశీలించారు. పామపురం గ్రామంలో నాలుగు సంవత్సరాల క్రితం 56 రెండు పడకల ఇళ్ళుమంజూరు కాగా అవి పూర్తి అయి లబ్ధిదారులకు కేటాయింపులు పూర్తి అయ్యాయి. ఇంకొందరికి అవసరమని గ్రామస్తులు పట్టుబట్టి ఎన్నికల ముందు మరో 25 ఇళ్ళు మంజూరు చేయించుకున్నారు. వాటిలో ప్రస్తుతం కొన్ని రూఫ్ లెవల్, బెస్మెట్ లెవల్, కొన్ని ఫైనల్ స్టేజికి వచ్చాయని పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య ,కలెక్టర్ ను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ ఇండ్లు త్వరిగతిన పూర్తి కావాలి మౌలిక వసతులు కూడా పూర్తిగా కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుదర్శన్, డిప్యూటీ తహశీల్దార్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కొలువు దీరనున్న పాలకమండలి

**రేపు మామిళ్ళపల్లి ఆలయంలో పాలకమండలి ప్రమాణ స్వీకారం**

**ఉప్పునుంతల, జనవరి 7 ప్రభాతవార్త :** మండలంలోని మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఎట్టకేలకు కొలువు దిరనున్న పాలకమండలి ప్రమాణ స్వీకారం రేపు ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకా రోత్సవానికి దేవదాయ శాఖ ముఖ్య కార్య నిర్వాహాధికారి నరసింహులు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ మోహన్ లాల్, మండల పంచాయతీ అధికారి నారాయణ, పంచాయ తీ కార్యదర్శి పవన్ కుమార్‌లు ఏర్పాట్లను పరిశీలించారు. గత సంవత్సరం తాత్కాలిక ఉత్సాహ కమిటీ ఏర్పాటు చేయగా ,ప్రస్తుతం అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక చోరవతో పాలక మండలిని నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ నుంచి ఉత్తర్వులు రావడంతో రేపు గురువారం ఆలయ కమిటీ చైర్మన్ తో పాటు పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## బాధ్యత కుటుంబాన్ని అండగా ఉంటాం

**పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అడిషనల్ ఎస్పీ**

**పోలీసు లాంచనాలతో అంత్యక్రియలు**



పార్థీవ దేహానికి సెల్యూట్ చేస్తున్న ఏఆర్ అడిషనల్ ఎస్పీ

**చిన్న చింతకుంట, జనవరి 7 ప్రభాతవార్త :** చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కె.వెంకటేష్ జిల్లాకేంద్రంలో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో సోమవారం మృతిచెందిన విషయం విధితమే. మంగళవారం స్వగ్రామంలో ఆయన అంత్య క్రియలు పోలీస్ లాంచనా లతో నిర్వహించారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్‌తోపాటు స్థానిక ఎస్సై ఆర్. శేఖర్ తదితర పోలీస్ అధికారులు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకటేష్ కుటుంబానికి పోలీస్ కుటుంబం అండగా ఉంటుందని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించనున్నట్లు కుటుంబ సభ్యులకు భరోసాను ఇచ్చారు. అనంతరం పోలీస్ గౌరవ వందనంతో పాటు గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథం కోలుకోవాలని పూజలు

**జోగులాంబ అమ్మవారిని అమ్మవారికి, జమ్ములమ్మ అమ్మవారికి మంద శ్రీనాథ్ పూజలు**

**ఇటిక్యాల,జనవరి 7 ప్రభాతవార్త:**నాగర్ కర్నూల్ పార్లమెంట్ మాజీ సభ్యులు డా. మంద జగన్నాథం అనారోగ్యంతో పది రోజులుగా నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఆయన ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని మంగళవారం ఆయన తనయుడు అల్లంపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జ్ మంద శ్రీనాథ్, జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా గద్వాలలోని జమ్ములమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకొని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని మొక్కుకున్నట్లు మంద శ్రీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనను అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించారు. వారి వెంట నాయకులు ఆత్మలింగా రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు,దానం, ఏకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి

## పరచి జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం

**విశ్రాంత డిఇఓ డాక్టర్ ఎస్ విజయ్ కుమార్**



విద్యార్థులకు సూచనలు చేస్తున్న విశ్రాంత డిఇఓ

**తెలకపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:** సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందామని జిల్లా విశ్రాంత విద్యాధికారి డా. శివార్చన విజయ్ కుమార్ అన్నారు. సత్యశోధన పాదయాత్రలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలకు చేరుకున్న వారు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మద్యం, మత్తుమందు వాడకాలను నివారించాలని, స్వదేశీ వైద్యాన్ని ఆదరించి, సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి ప్రకృతి పర్యావరణం జీవ వైవిధ్యాన్ని కాపాడాలని సూచించారు. ఈ సందర్భంగా విశ్రాంత డిఇఓ ఎస్ విజయ్ కుమార్ ని పాఠశాల ప్రిన్సిపల్స్ కె.కార్తీక్ కుమార్, బాలు, పాషలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి టిప జిల్లా అధ్యక్షులు సి బచ్చన్న, మండల అధ్యక్షులు కే ఆనంద్, మల్లేష్ బాబు, శివశంకర్, పాఠశాల ఉపాధ్యాయులు రాజీవ్ మాత్యూ, పాష, స్మిత, సమీనా, భాస్కర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ పాలక మండలిని

## సన్మానించిన ఫౌండేషన్ అధినేత బాల కృష్ణారెడ్డి



పాలక మండలిని సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, జనవరి 7 ప్రభాతవార్త:** మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీపాలకవర్గం చైర్మన్ గవి నోళ్ల రాధా లక్ష్మారెడ్డిని వైస్ చైర్మన్ గణేష్ కుమార్, డైరెక్టర్స్ నిఫౌండేషన్ బికే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జి బాలకృష్ణ రెడ్డి ఘనంగా ససన్మానించారు. మక్తల్ వ్యవసాయ మార్కెట్ మంచిగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచనలు సలహాలు తీసుకొని మక్తల్ వ్యవసాయ మార్కెట్‌కు పూర్వ వైభవం తీసుకరావాలని, కర్ణాటక ఇతర ప్రాంతాలకు ధాన్యాన్ని తీసుకువెళ్లకుండా మక్తల్ మార్కెట్ లోనే ధాన్యాన్ని పూర్తి స్థాయిలో క్రయ విక్రయాలు జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని గవినోళ్ల బాలకృష్ణ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఛైర్మెన్ రాధాలక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మెన్ రవికుమార్ యాదవ్, ఎఎంసి వైస్ ఛైర్మెన్ గణేష్, డైరెక్టర్స్, శ్రీనివాస్,రంజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శాలం, ఫయాజ్, బాలప్ప, నాగరాజు, మహేష్, జనార్దన్ గుప్తా, నాగప్ప, సుధీర్, విజయ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



బాధిత కుటుంబానికి ఎల్ఓసి ఇస్తున్న ఎమ్మెల్యే

**కొత్తకోట జనవరి 07 ప్రభాతవార్త :** అనారోగ్యానికి గురైన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం రామనంతపూర్ గ్రామానికి చెందిన జె. బాలనాగన్నకు కిడ్నీ సంబంధిత వైద్యం కోసం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి సీఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల, 50 వేల రూపాయల ఎల్ఓసిని దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూధన్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి



మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్



హాజరైన అధికారులు

**నారాయణపేట టౌన్, జనవరి 7 ప్రభాతవార్త :** రహదారి భద్రత పై జిల్లాలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టరు సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గత నవంబరులో జరిగిన రోడ్ సేఫ్టీ మీటింగ్‌లో చర్చించిన అంశాలు, చేపట్టిన పనుల గురించి శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలన్నారు. శాఖల వారీగా యాక్షన్ ప్లాన్‌తో సమావేశానికి రావాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ పోలీసు శాఖపరంగా రోడ్డు భద్రత పై జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. జిల్లాలోని 6 బ్లాక్ పాయింట్లను గుర్తించడం జరిగిందని అందులో మాగనూరు మండలం గుడే బల్లూరు, మక్తల్ పట్టణం, మరికల్, పెద్ద చింతకుంట, అప్పంపల్లి, కోస్గి మండలంలోని నాచారం ఉన్నాయని తెలిపారు. అలాగే ఈ నెల 10న జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత పై అన్ని శాఖల అధికారులు, పాఠశాల కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించాలని, ఈ నెల 18న జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఆటో డ్రైవర్లు, కమర్షియల్ టాక్సీ డ్రైవర్లకు ఓ ఫంక్షన్ హాల్ లో పెద్దఎత్తున అవగాహన సదస్సు ను నిర్వహించేందుకు సమావేశంలో కలెక్టర్, ఎస్పీ నిర్ణయించారు. అదేరోజు ఆర్టీసీ డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా. సౌభాగ్య లక్ష్మిని కలెక్టర్ ఆదేశించారు. అయితే జిల్లా కేంద్రంతోపాటు, మక్తల్ కోస్గి సర్కిళ్ల పరిధిలో సీసీ కెమెరాల నిఘాతో పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. వైర్‌లెస్ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. శాఖల వారీగా చేపట్టిన కార్యక్రమాల గురించి ఆరా తీసిన కలెక్టర్ కేవలం ఆర్టీవో కార్యాలయం పరంగా అవగాహన కార్యక్రమాలు చేసి వదిలేస్తే ఎలాగని ఆర్టీవో మేఘా గాంధీని ప్రశ్నించారు. ఏదైనా కార్యక్రమం చేసే ముందు సంబంధిత శాఖల అధికారులకు సమాచారం ఇచ్చి వారిని ఆయా కార్యక్రమాలలో భాగస్వాములను చేయాలన్నారు. అలాగే ఆర్టీసీ పరంగా చేపట్టిన కార్యక్రమాల గురించి ఆర్టీసీ డీపో మేనేజర్ లావణ్య రోడ్డు భద్రతా మాసోత్స వాల రోజూ వారి కార్యక్రమ ప్రణాళిక ను చదివి వినిపించారు. ఆర్టీసీ పరంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాల ప్రచారం తక్కువగా ఉంటుందన్నారు. ఇకపై చేపట్టే కార్యక్రమాలకు డిపిఆర్ఓ కు సమాచారం ఇచ్చి విస్తృతంగా ప్రచారం చేయాలని డిపో మేనేజర్ కు సూచించారు. విద్యాశాఖ పరంగా అన్ని ఉన్నత పాఠశాలలలో కళాశాలలో రోడ్డు భద్రత పై విద్యార్థులకు పుష్కలంగా అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలని డీఈఓ గోవిందరాజులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో నేషనల్ హైవే అథారిటీ అధికారిని శాలిని మాట్లాడుతూ జాతీయ రహదారిపై హైమాస్ట్ లైఫ్ లో ఏర్పాటు కోసం ప్రతిపాదనను పంపించడం జరిగిందని, మక్తల్ పరిధిలోని ఎన్ హెచ్ పై వాహనాలను పార్కింగ్ చేయకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

మక్తల్ నుంచి నారాయణపేట రోడ్డు మరమ్మతులు చేపట్టడం జరిగిందని, అలాగే మాగనూరు రోడ్డు పై గుంతలను పూడ్చడం జరుగుతుందని ఆర్అండ్‌బి డి. ఈ.రాములు కలెక్టర్‌కి తెలిపారు. పంచాయతీరాజ్ పరిధిలోని రోడ్లకు కూడా మరమ్మతులు చేస్తున్నామని, కల్వర్టులను నిర్మిస్తున్నామని పిఆర్ ఈఈ హీర్యానాయక్ తెలిపారు. ఇకపై ప్రతి నెలా రెండో శనివారం రోడ్ సేఫ్టీ సమావేశాన్ని తప్పక నిర్వహించాలని కలెక్టర్ ఆర్అండ్‌బి డిఈ ని ఆదేశించారు. సమావేశంలో సీఐలు శివశంకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ రోడ్లకు మహర్దశ...

- బీటీ రోడ్ల నిర్మాణానికి 91 కోట్ల నిధులు మంజూరు
- పల్లె ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే

ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జనవరి 7 ప్రభాతవార్త:** దశాబ్ద కాలంగా మెరుగైన రవాణా వ్యవస్థకు నోచుకోని గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ రానుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. గ్రామాల నుంచి మండల కేంద్రాలను కలిపే బీటీ రోడ్ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.91.51 కోట్ల నిధులను కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కల్వకుర్తిలో ఆయన నిధులకు సంబంధించిన వివరాలను విడుదల చేశారు. వెల్దండ మండలం రాచూరు గ్రామానికి 6.5 కిలో మీటర్ల మేర బీటీ రోడ్డుకు గాను రూ.5.5 కోట్ల రూపాయలు, తిమ్మినోనిపల్లి నుంచి రాచూర్ తండా దొంగరోడు కలుపుతూ నూతనంగా నిర్మించే రోడ్డుకు రూ.95 లక్షలు, బైరాపూర్ నుంచి అజిలాపూర్ వరకు 6 కిలో మీటర్ల రోడ్డుకు గాను రూ.4.80 కోట్లు, కంటోనిపల్లి రోడ్డుకు 4.5 కోట్లు, వెల్దండ, పోతేపల్లి జూపల్లి 12 కిలో మీటర్ల రోడ్డుకు రూ.10.80కోట్లు, చారకొండకు 4.5కోట్లు, చంద్రాయనపల్లి నుంచి చారకొండకు రూ.4.5 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కల్వకుర్తి మండలంలోని జంగారెడ్డిపల్లి-తిమ్మరాజు పల్లి కొండారెడ్డిపల్లి కలిపే అంతర్గత రోడ్లకు 13 కిలోమీటర్ల రూ.25.6 కోట్ల నిధులు తర్నికల్ టూ శ్రీరాంనగర్ తాండ రూ.3.20 కోట్లు జీడిపల్లి మధ్య రూ.2.8 కోట్లు, తోటపల్లి రోడ్డుకు రూ. 4 కోట్లు, పంజుగుల నుంచి ఎల్లికల్‌కు వెళ్లే రోడ్డుకు రూ.3.6 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే కాంట్రాక్టులు ఇచ్చి పనులను ప్రారంభిస్తామన్నారు.

**బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు...**

కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామంలో నూతనంగా నిర్మించే బ్రిడ్జికి రూ.2.5 కోట్లు గుండూర్ టూ సుద్దకల్ మధ్య బ్రిడ్జికి రూ.3కోట్లు, గుండూరు టూ ముకురాల మధ్య బ్రిడ్జికి రూ.2.40 కోట్లు, తుర్కలపల్లి టూ గోకారం మధ్య రూ.4.60 కోట్ల రూపాయలతో పాటు మరో రెండున్నర కోట్ల రూపాయలతో నూతనంగా బ్రిడ్జిలు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిర్మాణాలకు 91.50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సంబంధిత శాఖ మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలతో

## ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన

**రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.. జనవరి 8న భారీ బైక్ ర్యాలీ**



కలెక్టర్ ఛాంబర్ లో రోడ్డు భద్రత పోస్టర్లను ఆవిష్కరిస్తున్న

జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, వివిధ శాఖల అధికారులు

**వనపర్తి టౌన్ జనవరి 7 ప్రభాతవార్త :** జిల్లాలో ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే విధంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించాలని, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీలో ప్రజలు యువత అధిక సంఖ్యలో పాల్గొనాలనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జనవరి నెలను జాతీయ రోడ్డు భద్రత మాసంగా ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో రోడ్డు భద్రత కు సంబంధించిన పోస్టర్లను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బైక్ పై వెళ్లేటప్పుడు హెల్మెట్, కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాల సందర్భంగా జనవరి 8న సాయంత్రం నాలుగు గంటలకి కలెక్టరేట్ ఐడిఓసి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నల్ల చెరువు వరకు చేరుకొని ర్యాలీ ముగిస్తుందని చెప్పారు. అందరికీ రోడ్డు భద్రత అవగాహన కల్పించేలా ప్రజలు, యువత బైకు హెల్మెట్ తో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. వనపర్తి జిల్లాను యాక్సిడెంట్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి మానస, డిపిఆర్ఓ సీతారాం, డివైస్ ఓ సుధీర్ రెడ్డి, డిఇఓ అబ్దుల్ ఘని, ఇండస్ట్రీస్ అధికారి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి




రైతుల సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత రైతు ఐక్య చరణ కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాహశీల్దార్ కు వినతి పత్రం

**అమరచింత జనవరి 7 ప్రభాతవార్త:**ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసిన ఇప్పటికీ రాష్ట్రంలో 16 లక్షల రైతులకు రుణమాఫీ కాలేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు కే రాజన్న డిమాండ్ చేశారు. మంగళవారం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించి డిప్యూట్ తాహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు కే రాజన్న మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎకరాకు 7500 పెట్టుబడి సహాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించి న క్యాబినెట్ సమావేశంలో ఎకరాకు 6000 వేలు రైతు భరోసా ఇస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయడమేనని ఆయన అన్నారు. అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రైతులు పండిస్తున్న పంటలకు జస్టిస్ స్వామినాథ కమిషన్ సిఫార్సుల మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలకు 2500 ఇస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు ప్రభుత్వం అమలు చేయడం లేదని మహిళలకు వంట గ్యాస్ సిలిండర్ 500 కే ఇస్తామని చెప్పిన ఆధార్ కార్డును లోపాలను ఉన్నాయని సాకుతో మహిళలకు సబ్సిడీ పొందడం లేదని ఆయన అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న అఖిలభారత రైతు డిమాండ్స్ డే సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో భారీ ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు జిల్లాలో ఉన్న రైతులు భారీగా హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటన్న టియుసిఐ జిల్లా కార్యదర్శి సి రాజు ,సామేలు ,మహమూద్ రైతులు పాల్గొన్నారు.

## మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులే బుద్ధి చెప్పాలి



టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం

**అమరచింత జనవరి 07 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో రైతులకు ఎకరాకు ఏడాదికి 15000 రైతు భరోసా ఇస్తామని వాగ్దానం చేసి క్యాబినెట్ సమావేశంలో ఎకరాకు ఏడాదికి 12000 వేలు ఇస్తామని ప్రకటించి మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులే బుద్ధి చెప్పాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్ ,ఆత్మకూర్ మార్కెట్ మాజీ చైర్మన్ ఎస్ ఏ రాజు ,టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మారడి నరేష్ రెడ్డి ,ఆత్మకూరు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్ ,టిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్ రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఆర్ గ్యారంటీలు అమలు చేస్తామని వాగ్దానం చేసిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి ,ఐదో వార్డ్ కౌన్సిలర్ బిఎస్ రాజకుమార్ ,కోఆప్షన్ సభ్యులు కలాం పాషా ,రత్నం ,కోరి శ్రీను, శేఖర్ ,కడియాల నరసింహులు ,తెలుగు రమేష్ ,బి రాజు ,వెంకటన్న ,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి జనవరి 7 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా శాసనసభ్యుడు తూడి మేఘా రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్‌ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త దినపత్రికలో వచ్చే కథనాలు చాలా బాగుంటాయని, ప్రజలకు ప్రభుత్వానికి వారధి లా వార్త పత్రిక పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్త దినపత్రిక వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, అర్సి ఇంఛార్జి క్రైమ్ రిపోర్టర్, రూరల్ రిపోర్టర్, పలుమండలల రిపోర్టర్లు పాల్గొన్నారు.

## రైతు భరోసాను 15వేలు అందజేయాలని

## సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన

**ఉప్పునుంతల, జనవరి 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసాను ఎకరాకు రూ. 15 వేలు అందజేయాలని మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. వర్షాకాలం పంటతో కలిపి రైతుల ఖాతాలో ఎకరాకు రూ. 15000 చొప్పున రైతుల ఖాతాలో జమ చేయాలంటూ డిమాండ్ చేశారు. అనంతరం వాళ్ల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ప్రమీలకు అందజేశారు.కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చింతల నాగరాజు,పానుగంటి శ్రీరాములు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ స్కూల్

## విద్యార్థినికి ఇన్‌స్పైర్ మానక్ అవార్డు

**ఉప్పునుంతల, జనవరి 7 ప్రభాతవార్త :** అచ్చంపేట పట్టణానికి సమీపంలోని లింగోటం గ్రామంలో నడుస్తున్న ఆక్స్ఫర్డ్ విద్యార్థిని సోనియాకు రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మానాక్ అవార్డు, రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో అవార్డు వచ్చినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శేఖర్, చందర్ లాల్ తెలిపారు. జడ్చర్లలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మానక్ అవార్డు, రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో ఆక్స్ఫర్డ్ మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న సోనియాకు 3,2 షేప్స్ అండ్ గణితం లాజిక్ మ్యాజిక్ అండ్ ఫైండ్ ఏజ్ ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోనియాను ప్రత్యేకంగా అభినందించారు. తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి అవార్డుకైవసం చేసుకోవడంతో ఆక్స్ఫర్డ్‌మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ని గంటి శేఖర్, గణిత ఉపాధ్యాయుడు చందర్ లాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ప్రత్యేక అభినందించారు.

### పెద్దదిన్నె బ్రహ్మోత్సవాలకు

## మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ఇటిక్యాల,జనవరి7 ప్రభాతవార్త:**మండలపరిధిలో గల పెద్ద దిన్నె గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రఇంచార్జ్ ఏఐసీసీకార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను కలసి స్వామివారి సేవలో పాల్గొనాలని కోరారు.ఆయనను ఆహ్వానించిన వారిలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ జయసింహయ్య,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల లక్ష్మినారాయణరెడ్డి. పెద్దదిన్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమి రెడ్డి శ్రీనాథ్‌రెడి,. దోడ్ల తిమ్మన్న,ప్రసంగి,మండల యూత్‌కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్, మునుగాల చాందు బాషా తదితరులు కలిసి ఆహ్వానించారు.ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## డాన్స్ ప్రోగ్రాం పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే

**పెబ్బేరు జనవరి 7 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీలో ఈ నెల 30వ తేదీన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా జరుపబోయే డాన్స్ ప్రోగ్రాంకు సంబంధించిన పోస్టరును వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి చేతుల మీదుగా పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్,యుగంధర్‌రెడ్డి, శివకుమార్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ ఎక్స్‌పోర్ట్ యాక్షన్ ప్లాన్‌ను తయారు చేయండి : కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

ఇండస్ట్రీస్ కామర్స్ రీజినల్ డైరెక్టర్ అపర్ణ, డిప్యూటీ డైరెక్టర్ సుదీప్ పాల్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎక్స్ పోర్ట్ ఆర్గనైజర్ కులకర్ణి, నాబార్డ్ అధికారి షణ్ముఖ చారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నారాయణపేట జిల్లా నుంచి విదేశాలకు ఎక్స్ పోర్ట్ చేసే వివిధ ఉత్పత్తుల గురించి చర్చించారు. జిల్లాలో ప్రధానంగా వరిధాన్యం, పత్తి, హ్యాండ్లూమ్ (కాటన్ సిల్క్, జరీ) ఎక్స్ పోర్ట్ చేసేందుకు నిర్ణయించారు. అందుకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాకు చెందిన సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్‌మాట్లాడుతూ జిల్లాలో వంద ఎకరాలలో మునగ ఆకు కూడా సాగు చేస్తున్నారని,దాని పొడిని కూడా ఎక్స్‌పోర్ట్ చేసే అవకాశం ఉంటే పరిశీలించాలని కోరారు. ఒక్కో జిల్లా నుంచి ఒక్కో ఉత్పత్తిని ఎక్స్‌పోర్ట్ చేసే అవకాశం ఉందని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మహేశ్వర్ తెలిపారు. జిల్లాలో శీతాఫలాల ప్రాసెసింగ్ కూడా జరుగుతుందని ఆ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని నాబార్డు అధికారి షణ్ముఖచారి వీసీ ద్వారా కలెక్టర్‌ను కోరారు. డిస్టిక్ ఎక్స్‌పోర్ట్‌యాక్షన్ ప్లాన్ కమిటీ జిల్లాలోని ప్రధాన ఉత్పత్తుల గురించి పరిశీలించి వెనుకబడిన ఈ జిల్లాను ఆర్థికంగా అభివృద్ధి చేసే విధంగా ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. వీసిలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మహేశ్వర్, పీఏఓ నర్సింగ్‌రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, చేనేత జౌళిశాఖ అధికారిబాబు, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## నిత్యం క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసం

■ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి జనవరి 7 ప్రభాతవార్త :** నిత్యం క్రీడల్లో పాల్గొనడం వల్ల శరీర దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయ మైదానంలో జన మైత్రి, రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో కలెక్టరేట్ అధికారుల జట్టు, మీడియా ప్రతినిధుల జట్టు తలపడ్డాయి. రసవత్తరంగా సాగిన ఈ పోరులో ఏడు పరుగుల తేడాతో మీడియా జట్టు విజయం సాధించగా, విజయం సాధించిన వారికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.

### పాతపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

**పెబ్బేరు జనవరి7 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంపాతపల్లి గ్రామాల్లో గత ప్రభుత్వ హయంలో మంజూరు అయి అసంపూర్తి గా మిగిలిపోయిన రెండు పడకల ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలక్టర్ మంగళవారం ఉదయం పరిశీలించారు. పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామంలో 50 రెండు పడకల ఇళ్ళు మంజూరు కాగా అవి అన్ని రూఫ్ లెవల్ పూర్తి అయ్యాయి. గోడలు లేపడం, ప్లాస్టరింగ్ తదితరపనులు పెండింగ్‌లో ఉన్నాయి.అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పని అయినంతవరకు యం.బి.తయారు చేసి ఇవ్వాలని కార్యనిర్వహక ఇంజనీరును ఆదేశించారు. బిల్లులు చెల్లించడం జరుగుతుందని, ఇళ్ళు నాణ్యతగా నిర్మించి ఉగాదిలోపు పూర్తి చేసి ఇవ్వాలని కాంట్రాక్టరు ను ఆదేశించారు. కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య,పెబ్బేరు తహశీల్దార్ లక్ష్మి, ఎంపిఓ రోజా, కాంట్రాక్టరు షణ్ముఖి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

**నారాయణపేట టౌన్, జనవరి 7 ప్రభాతవార్త:** మహిళ, శిశు, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 216 జయంతి వేడుకలను జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పాల్గొని లూయిస్ బ్రెయిలీ 216 జన్మదినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రెయిలీని స్మరించుకుంటూ ఆయన అందుకు అందించిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా అంధుల కొరకు లిపిని కనుగొని అంధులకు ఆదర్శంగా నిలవడం జరిగింది అన్నారు. ఆయన ఘనతను గుర్తించడానికి బ్రెయిలీ 216 పుట్టినరోజు సందర్భంగా అంధులంతా కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ప్రతి ఒక్కరూ బ్రెయిలీని స్మరించుకుంటూ ఆయన గొప్పతనాన్ని తెలపడం జరిగింది ముఖ్యంగా బ్రెయిలీ అందించిన లిపి ద్వారా ఎంతో మంది అందులో ఆదర్శవంతులుగా తీర్చిదిద్దబడ్డారు. ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులలో స్థిరపడడం జరిగింది. అలాగే జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బందితో పాటు అంధులంతా కలిసి ఆయన జయంతి సందర్భంగా కేకు కట్ చేయడం జరిగింది. అదేవిధంగా కొత్తగా ఉద్యోగాలు సాధించిన అందులకు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని ఎం.జయ, క్షేత్రస్థాయి అధికారి యు.సాయి జిల్లాలోని అంధులు,జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ పోటీలు

**ఉప్పునుంతల, జనవరి7 ప్రభాతవార్త:** మండలంలోని దేవదారి కుంట తండాలో అచ్చంపేట విలేజ్ ప్రీమియర్ లీగ్ సీజన్4 (ఏ వి పి ఎల్4) క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం ముగిశాయి. గత 14 రోజుల నుంచి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలలో 98 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఫైనల్ కీ ఎస్ ఎస్ ఇన్ఫ్రా, సేవలాల్ వారియర్స్ జట్లు తలపడ గా మొదటి బహుమతి ఎస్ఎస్ ఇన్ఫ్రా కైవసం చేసుకుంది. గెలుపొందిన జట్టుకు స్వర్గీయ అమర్ సింగ్ పేరిట తండ్రి లక్ష్మణ్ 30000 మొదటి బహుమతిగా అందజేశారు. రెండో బహుమతి సేవలాల్ వారియర్స్ కైవసం చేసుకోవడంతో రెండో బహుమతి 15 వేల రూపాయలు ఉప్పునుంతల డాక్టర్ కొత్త చిన్న జంగి రెడ్డి అందజేశారు. ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, సీరియస్, షీల్డ్ లను అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొగిలి మహేష్ అందజేశారు. ముగింపు కార్యక్రమానికి దాతలు ఉప్పునుంతల యశోద ఫంక్షన్ హాల్ ప్రొ॥ డా. కొత్త చిన్నజంగి రెడ్డి, మునావత్ లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, మైనార్టీ అధ్యక్షుడు సజ్జు,యువజన కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, పాతుకుల రామచంద్రయ్య, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మునావత్ గోవింద్ సింగ్, రమేష్, రవీందర్, అఖిల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బ్యాంకు రుణాల లక్ష్యాలను సాధించాలి

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

**వనపర్తి టౌన్ జనవరి 7 ప్రభాతవార్త:** స్వయం సహాయక మహిళా బృందాలకు సెర్ప్ ద్వారా అమలవుతున్న బ్యాంకు రుణాల లక్ష్యాలను సకాలంలో సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మహిళా సంఘాలకు బ్యాంకురుణాల లక్ష్యాల విషయమై ఏపీఎంలు, సీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ఇందిరా మహిళా శక్తిలో భాగంగా సెర్ప్ ద్వారా అమలు చేస్తున్న బ్యాంకు రుణాల లక్ష్యాలను సకాలంలో సాధించాలని ఆదేశించారు. రుణ లక్ష్యాలను వేగంగా సాధించాలని ఆదేశించారు. అదేవిధంగా, మహిళా సంఘాల్లో లేని వారిని గుర్తించి వారితో కొత్తగా స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రుణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయకుండా, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్‌రుణాల మంజూరీ విషయంలోబ్యాంకుల నుంచిఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని ఎల్డీఎంకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉమాదేవి, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్

**ఊర్కొండ, జనవరి 7 ప్రభాతవార్త:** జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడపబడుతున్న 108 అంబులెన్స్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మంగళవారం ఊర్కొండ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను ఆయన ఆకస్మికంగాతనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు మరియు వాటి పనితీరును మందులు మరియు రికార్డులను పరిశీలించడం జరిగింది.కాల్ సెంటర్ నుంచి ఎమర్జెన్సీ కేసు వచ్చిన వెంబడి సిబ్బంది అప్రమత్తంగా ఉండి వెంటనే బయలుదేరి బాధితులను ప్రమాదవస్థలి నుంచి ఆసుపత్రికి తరలించాలని పేర్కొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎవరికైనా ఎమర్జెన్సీ ఉన్నచో 108 నెంబర్కు కాల్ చేసి ఉచితంగా అంబులెన్స్ సదుపాయాన్ని పొందగలరని, అనవసరంగా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి డబ్బులను వృధా చేసుకోవద్దని పేర్కొన్నారు.ఊర్కొండ మండల కేంద్రంలోని అదేవిధంగా మండల పరిసర ప్రజలు అందరూ కూడా 108 సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్,ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రవి,మల్లేష్,పైలట్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ

**మాగనూరు, జనవరి7 ప్రభాతవార్త:** మాగనూరు మండలం వనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజన నిర్వహణ, వంటశాలలో స్థితి, పాఠశాలలో త్రాగు నీటి గురించి ప్రతి పాఠశాల వారిగా సమగ్ర సమాచార సేకరణతో పాటు మధ్యాహ్న భోజనానికి కావలసిన వంట పాత్రలు, ఫుడ్ కమిటీ ఏర్పాటు విధుల గురించి ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ అనిల్ గౌడ్ దిశా నిర్దేశం చేశారు. అలాగే అకాడమిక్ అంశాలకు సంబంధించిన బేస్ లైన్, మిడ్లైన్ పరీక్షల ఆన్లైన్ నమోదు, జనవరి నెలకు సంబంధించిన రాగిజావ,బెల్లం సరఫరా పార్ట్ టు పాఠ్యపుస్తకాలకు సంబంధించిన పూర్తి సమాచారంను ప్రధానోపాధ్యాయుల నుంచి సేకరించి వారి అవసరాలకు అనుగుణంగా రేపు మండల వనరుల కేంద్రం నుంచి స్వీకరించాల్సిందిగా తెలియజేశారు. ఈ సమావేశంలో మాగనూరు మండల విద్యాధికారి అనిల్‌గౌడ్‌తో పాటు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్పి కృష్ణ, ఐఇఆర్పి తిరుపతి పాల్గొన్నారు.

# గ్రామాల్లో విద్యుత్ కోతలొద్దు

- విద్యుత్ అంతరయ సమాచారాన్ని గ్రామస్తులకు ముందే ఇవ్వండి
- మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రానివ్వదు
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- అనధికార విద్యుత్ కోతలపై అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం



అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 7 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖ, అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలునేరుగా తమకే ఫోన్ చేస్తున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ అధికా రులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఏమైనా అంతరాయాలు ఉంటే ముందుగానే గ్రామస్తులకు సమాచార మివ్వాలని ఆయన సూచించారు. ప్రత్యేకించి రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరాల నిలివే నిలిపివేయడంతో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఏమైనా మరమ్మతులు ఉంటే సరఫరా లేని సమయంలో సరి చేసుకోవాలని ఆయన సూచించారు. కొన్ని గ్రామాల్లో ఉన్న విద్యుత్ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, అలాంటి వారిపై ఉపేక్షించేది లేదు అని ఎమ్మెల్యే హెచ్చరించారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ పనులకు గతంలో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయించానని, వారం క్రితం మరో కోటి 64 లక్షల రూపాయలను మళ్లీ నిధులను విడుదల చేయించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బృంగి ఆనంద్ కుమార్, యెన్నం భూపతిరెడ్డి,మాజీ జెడ్పీటిసి అశోక్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహా, కౌన్సిలర్లు షాన్‌వాజ్‌ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, విద్యుత్ శాఖ డి.ధర్మశెట్టి, ఏడి.శ్రీనివాస్,సూర్య, పలు శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# అలంపూర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### ఉప ముఖ్యమంత్రి, మంత్రిని కలిసి వినతి పత్రాలు ఇచ్చిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



ఉపముఖ్యమంత్రికి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

**ఇటిక్యాల,జనవరి7 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అధికంగా నిధులు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు స్థానిక నేతలతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడి పోయిందని కొత్తగా ఏర్పాటైన ఎర్రవల్లి మండలానికి 220 కె.వి.సబ్ స్టేషన్ మంజూరు చేయాలని అలాగే నియోజకవర్గానికి అవస రమైన విద్యుత్ మెటీరియల్ కొత్తగా33/11 కెవి సబ్ స్టేషన్‌లను మంజూరు చేయాలని ఎమ్మెల్యే వినతి పత్రంలో కోరారు. అంతేకాక నియోజకవర్గ ప్రాంత ప్రజలు వ్యవసాయంపైనే జీవనం కొనసాగించే పరిస్థితి ఉన్నదని విద్యుత్ వోల్టేజ్ సమస్యపై దృష్టి సారిస్తూ. నియోజ కవర్గంలో విద్యా,వైద్యం, గ్రామీణ ప్రాంతాలకు బీటీ రోడ్లు మంజూరు చేసి కల్పించాలని రవాణా వ్యవస్థ, విద్యుత్ సమస్య, కొత్తగా ఏర్పాటు అయిన రాజోలి.ఉండవెల్లి. ఎర్రవల్లి మండలాలకు ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలు చేపట్టేందుకు నిధులు కేటాయించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కోరారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అలంపూర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కలిసి రోడ్లు మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అలంపూర్ నియోజకవర్గ తెలంగాణ ప్రార్ధన చివరి సరిహద్దు అని ఈ నియోజకవర్గానికి రోడ్ల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసే ఆదుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు వినతిపత్రం ఇచ్చారు. ముఖ్యమంత్రిని. మంత్రిని కలిసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ అశోక్ రెడ్డి,మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మామిడి రైతులు తెల్ల పూతలు అని ఆందోళన చెందవద్దు

■ ఉద్యానవన శాఖ అధికారి కృష్ణ



సోమవారం నాడు వచ్చిన వార్త కథనానికి స్పందించిన ఉద్యావన శాఖ అధికారి





**వీపనగండ్ల జనవరి 7 ప్రభతవార్త :** మామిడి రైతులు తెల్లపూతలు వస్తున్నాయని ఆందోళన చెందవలసిన అవసరం లేదు అని ఉద్యానవన అధికారి కృష్ణయ్య తెలిపారు. సోమవారం మామిడిలో తెల్ల పూత రావడంతో రైతుల ఆందోళన అనే విషయంపై వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి ఉద్యానవన శాఖ అధికారి కృష్ణయ్య స్పందిస్తూ మండలంలోని తూముకుంట సంగినేనిపల్లి వీపనగండ్ల గ్రామాలలో పలు మామిడి తోటలను ఆయన సోమవారం నాడు పరిశీలించి రైతులకు పూత దశలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. మామిడి తోటలలో డిసెంబర్ జనవరి మాసంలో పూ మొగ్గలు రావడము ప్రారంభమవుతుంది. సాధారణంగా మామిడిలో ద్విలింగా పుష్పాలు(ఆడ, మగ) , ఏక లింగ పుష్పాలు(మగ) వుంటాయి. సాధారణంగా మామిడి లో వచ్చినా పూతలో 0.001శాతం పూత మాత్రమే పిందెగా మారుతుంది. మిగతా మగ పుష్పాలు రాలిపోతాయి. అని ఆయన తెలిపారు పూత దశలో తేనెమంచు పురుగు, బూడిద తెగులు ఆశించే అవకాశం ఉంటుంది. అని కావున రైతులు ఈ చీడ పీడల యొక్క నివారణ ముఖ్యమని ఆయన సూచించారు, ఈ చలికాలంలో వచ్చే ఈదురు గాలను మరియు ఇతర వాతావరణాన్ని తట్టుకొని పూత నిలబడే సందు కోసం వివిధ రకాలైనటువంటి మందులను పిచికారి చేసుకోవాలని తోటలకు హాని కలిగించేటటువంటి మందులు వాడవద్దని ఆయన సూచించారు దీనికిగాను ఈ క్రింద కనబరిచినటువంటి మందులను రైతులు పిచికారి చేసుకొని సంరక్షించుకోవాలని ఆయన తెలిపారు. ఇమిడా క్లోప్రిడ్ 0.5 మి.లీ, నీటిలో కరిగే గంధకము 3 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. తోటలలో 10 నుండి 15 శాతము పూత వచ్చిన వెంటనే తేలికపాటి తడులు ఇవ్వాలి. ఇలా చేయడం వలన ఒకేసారి పూత రావడము జరుగును. బోరాన్ లోపం వలన తోటలలో పూత వచ్చినప్పటికీ వచ్చిన పూత రాలిపోయే అవకాశం ఉంటుంది కావున పూత వచ్చే ముందే బోరాన్, యూరియా ఫాస్ఫరస్, పొటాష్ లోపాలను సరి చేసుకునేందుకు బోరాక్స్ 1.5 గ్రాములు, 13-00-45 10 గ్రాములు ఒక లీటరు నీటికి పిచికారి చేయాలి. 30 శాతం నుండి 45 శాతం పూత దశలో ఇమిడాక్లోప్రీడ్ 300 మి. లీ+హెక్సాకొనజోల్ 1.5 లీటర్లు+ ప్లానోఫిక్స్ 110 మి. లీ. 500 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చెయ్యాలి.తోటలలో 80 నుండి 100 శాతం పూత వచ్చిన తర్వాత పూత నుండి పిందె కట్టే సమయంలో ఎలాంటి పురుగు, తెగులు మందులు పిచికారి చేయరాదు. అని తెలిపారు పూత నుండి బిందె ఏర్పడే సమయంలో వారం నుండి పది రోజుల వ్యవధిలో భూమి యొక్క గుణమును బట్టి మూడు నుండి నాలుగు తడులను క్రమం తప్పకుండా ఇవ్వవలసి ఉంటుంది. ఇలా చేయడం వలన పిందె మంచిగా కట్టి ఎక్కువ దిగుబడులు పొందే అవకాశం ఉంటుంది. అని అన్నారు పిందె కట్టి జొన్న గింజ సైజులో ఉన్నప్పుడు తేనె మంచు పురుగు, తామర పురుగులు, బూడిద తెగులు నివారణకు, పిందె రాలుట నివారించుటకు లాన్సర్ గోల్డ్ 1 గ్రాము+ మైక్లోబ్యుటనిల్ 1 గ్రాము+ బోరాక్స్ 1.5 గ్రాము ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయవలెను అని తెలిపారు.

## సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**వెల్దండ, జనవరి 7 ప్రభాతవార్త:** ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మండల మహిళా సమఖ్య వెల్దండ పరిధిలోని చెర్కూర్ గ్రామ ఐక్య సహకార సంఘం,విజయ మహిళా సంఘంనుండి బుర్ర శాంతమ్మ, కేశ మోని భాగ్యమ్మ, సంతోష, మహిళా సంఘం నుండి చేర్కజంగమ్మ, చైతన్య మహిళా సంఘం నుండి సత్యమ్మ గంగపుత్ర సంఘం నుండి గాండ్ల బాలమణి మొత్తం 5 మందికి మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్ సంచార చేపల విక్రయ వాహనాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాహనం మొత్తం 10 పది లక్షలు ఇందులో 60సబ్సిడీ 6 లక్షలు ప్రధానమంత్రి మత్య సంపద యోజన పిఎంఎంఎస్‌వై 40 శాతం 4 లక్షలు సభ్యుల వాటదనం మొత్తం 10లక్షలతో ప్రారంభించడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్స్ సంజీవ్‌యాదవ్, మట్ట వెంకటయ్యగౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజశేఖర్, కేశముల కృష్ణ, మాజీ సర్పంచ్ రామకృష్ణ, హరికిషన్, అలీ తదితరులు ఉన్నారు. మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు భారతమ్మ గ్రామ సంఘం అధ్యక్షురాలు శ్రీలత ఏపీఎం రాములు, సీసీలు గెల్వాలమ్మ, యాదగిరి, రాములయ్య, రవితో పాటు తదితరులు ఉన్నారు.



సంచార చేపల వాహనాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**కొత్తకోట జనవరి 7 ప్రభాతవార్త:** ఈ నెల 26 రిపబ్లిక్ డే సందర్భంగా రైతులకు రైతు భరోసా పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో రైతు భరోసాను 6000 కు పెంచుతూ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు, స్థానిక నాయకులు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకుపాలాభిషేకం చేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యతితులుగా హాజరై పాలాభిషేకంచేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గత ప్రభుత్వ పాలకులు రాళ్లకు, రప్పలకు, గుట్టలకు రైతుబంధు పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారన్నారు. అదేవిధంగా రిపబ్లిక్ డే నాడు భూమిలేని అర్హులైన నిరు పేదలకు ఏటారూ.12వేలు ఇస్తామన్నారు, త్వరలో రేషన్ కార్డులు ఇవ్వ బోతున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ సర్కార్ పదేండ్లు వాగ్దా నాలు, మాటలతోనే మోసం చేసింది తప్పితే రూ.లక్ష కూడా సక్రమంగా రుణమాఫీ చేయలేదన్నారు.రుణమాఫీచేయలేని కేటీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు, నిన్న నిరసన పేరుతో చేసిన ధర్నాలో బిఆర్ఎస్ కార్యకర్తలు తప్ప రైతులను లేరన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పి ప్రశాంత్, సి డి సి చైర్మన్ గొల్ల బాబు, కాంగ్రెస్ కార్యదర్శిలు పి కృష్ణారెడ్డి, ఎం జె బోయోజ్, మాజీ జెడ్పిటిసి పి జె బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్ పల్లి యాదవ్, కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, మాసన్న, సాయి రెడ్డి, మన్యం, బాలరాజ్, కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ జె ఎం మిషేక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు మెంబర్లు సలీం ఖాన్, పి మోహన్ రెడ్డి, గంగు బాల్ రెడ్డి, జెసిపి రాములు, రవీందర్ రెడ్డి, జె సుభాష్, పెంటన్న యాదవ్, రామ్ లాల్ నాయక్, ఎం ముస్తఫా, పి కురుమూర్తి నాయుడు, కృష్ణారెడ్డి, రెడ్డి జగన్ రెడ్డి, సాయిలు యాదవ్, ఎస్ కే రాజు, బాలకొండ యాదవ్,లక్ష్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దుఃఖంలోనూ నేత్రదానం

**ఆత్మకూరు జనవరి 7 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మహిళ తన భర్త నేత్రాలను ఆసుపత్రికి దానం చేసిన సంఘటన ఆత్మకూరు మండలంలో చోటుచేసుకుంది.ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామానికి చెందిన ప్రముఖ కబడ్డీ క్రీడాకారుడు విజయ్ కుమార్ సోమవారంరాత్రి మహబూబ్‌నగర్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతి చెందాడు. భర్తను పోగొట్టుకున్న భార్య జయమ్మ తన భర్త భూమిపై లేకున్నా తన భర్త కళ్ళ ద్వారా సమాజాన్నిచూడగలిగే విషయాన్నిగుర్తించి మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రి వైద్య బృందానికి తన భర్త కళ్ళను దానం చేసింది. పుట్టెడు దుఃఖంలోనూ భర్త నేత్రాలను దానం చేసిన జయమ్మను గ్రామానికి చెందిన పలు వురు ప్రముఖులు యువకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు తన భర్త నేత్రాలను దానం చేసి మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రి వైద్య బృందం ద్వారా సర్టిఫికెటును మంగళ వారం రోజు మృతుడి భార్య జయమ్మ అందుకున్నారు. సమా జంలో అవయవ దానం కోసం విస్తృత ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అవయవ దానాలను చేసేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు విజ్ఞప్తి చేశారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన వేంకటేశ్వర దేవాలయ చైర్మన్

**కల్వకుర్తి, జనవరి7 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలోని శ్రీ లక్ష్మిపద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 10న శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఉత్సవాలు, పూజా కార్యక్రమాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మంగళవారం వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కల్వ మనోహర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని దేవాలయ చైర్మన్ కల్వ మనోహర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించి ముక్కోటి ఏకాదశిఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఉత్సవాలకు హాజరవుతానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వ హరికృష్ణ, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, నాయకులు సంతుయాదవ్ ఉన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

**బాలానగర్, జనవరి 7 ప్రభాతవార్త:** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బాలానగర్ మండలం పెద్దాయపల్లి గ్రామ శివారులో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై తిరుపాజీ తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన సర్దార్ సింగ్ (26) స్థానికంగా ఓ కంపెనీలో పని చేయడానికి సోమవారం రాత్రి రైలులో బాలానగర్ వచ్చాడు. నడుచుకుంటూ కంపెనీ దగ్గరకు వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని సర్దార్ సింగ్ చనిపోయాడు. మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా జాతర ఉత్సవాలు

**నారాయణపేట టౌన్,జనవరి7 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలో వెలసిన మైసమ్మ దేవత జాతర ఉత్సవాలను మంగళవారం కాలనీవాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక అలంకరణల మధ్య పూజలునిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యంగా తీపి వంటలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ప్రతి ఏటా అమ్మవారిని కొలిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. అనంతరం ఆలయ కమిటీ సభ్యు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జములమ్మ ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా బోయ వెంకట్రాములు నియామకం

**గద్వాల జనవరి 7 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఇటీవలే శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ పరశురాముడు స్వామి ఆలయం నూతన కమిటీ చైర్మన్‌గా వెంకట్రాములుని నియామకం చేసినందుకు వాల్మీకి బోయ సంఘం నాయకులుఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డినీ కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగాసత్కరించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఆలయ చైర్మన్ వెంకట్రాములు, సభ్యులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,బండారి భాస్కర్, జమ్మిచేడు సతీష్, తోట రాముడు, నాగేందర్ యాదవ్, వాల్మీకి బోయ సంఘం నాయకులు సంగాల నర్సింహులు, నాగ శంకర్, నెమలికంటి నర్సింహులు, కౌన్సిలర్ ఎన్ బి మురళి, ధర్మానాయుడు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

**రాజాపూర్,జనవరి7 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగారెడ్డి గూడ కాంప్లెక్స్ స్థాయిలో పలు విభాగాల్లో ప్రతిభ క్విజ్ పోటీలు నిర్వహించారు. మంగళవారం యుపిఎస్ కల్లేపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం కాంప్లెక్స్ స్థాయిలో ఆరు విభాగాలలో క్విజ్ పోటీలు నిర్వహిస్తే, అందులో ఐదు విభాగాలలో యుపిఎస్ కల్లేపల్లి విద్యార్థులు విజేతలుగా నిలిచి నందు నకల్లేపల్లి యుపిఎస్ ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థులనుఅభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుగిరిబాబు,ప్రసన్నలక్ష్మి,సృజనా,ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఉత్కంఠ భరితంగా ఆర్యవైశ్య సంఘం పట్టణ,మండల ఎన్నికలు

**కల్వకుర్తి, జనవరి 7 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని ఫంక్షన్‌హాల్‌లో కల్వకుర్తి పట్టణ, మండల అధ్యక్షులు జగదీశ్వర్, కొండూర్ గోవర్ధన్ ఆధ్వర్యంలో నూతన పట్టణ, మండల అధ్యక్ష ఎన్నికల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులుగా మాజీ జిల్లా అధ్యక్షుడు విసనకర్రల చంద్రకూమార్, సహాయ ఎన్నికల అధికారిగా మేడిశెట్టి సురేష్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఎన్నిక కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వెంకటేశ్వర దేవాలయం చైర్మన్ కల్వమనోహర్‌లు హాజరయ్యారు. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఉత్కంఠ భరితంగా కల్వకుర్తి పట్టణ,మండలం అధ్యక్షఎన్నికలు నిర్వహించారు. పట్టణ అధ్యక్ష పదవికి 6 మంది బరిలో నిలవగా అందరి సంప్రదింపులతో చివరకు పట్టణ అధ్యక్షుడిగా వాస శేఖర్, మండల అధ్యక్షులుగా గంధం కిరణ్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగావెంకటాపురం గ్రామానికిచెందిన జూలూరి వేంకటేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వాహకులు సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండలం ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు, ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

## కరివెనలో నిక్షయ్ శిబిర్ క్యాంప్

**భూత్పూర్,జనవరి 7,ప్రభాతవార్త :** భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో భూత్పూర్ మండలం కరివెన గ్రామంలో క్షయ నిర్ధారణ,నివారణ చర్యల్లో భాగంగా 100 రోజుల నిక్షయ్ శిబిర్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్ ప్రారంభించారు. శిబిరంలో గ్రామానికి చెందిన అనుమానితులైన 56మందికి స్క్రీనింగ్ నిర్వహించారు. క్షయవ్యాధి పట్లతీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ అవగాహన కల్పించారు. హెల్త్ అసిస్టెంట్లు ప్రమోద్‌కుమార్, పుష్పలీల, దేశ్లీ, క్షయ నియంత్రణ సిబ్బంధి బాలరాజు, ఆశ వర్కర్లు ఇతర సిబ్బంధి పాల్గొన్నారు.

## అబామేక్టిన్ మందు పంట పొలాలకు వాడవద్దు

**గద్వాల జనవరి7 ప్రభాతవార్త:** అబామేక్టిన్ పురుగుల మందు పంట పొలాలకు వాడవద్దని జిల్లా వ్యవసాయశాఖధికారి సక్రియ నాయక్ సమస్తరైతుమిత్రులకు తెలియజేశారు. ఉప వ్యవసాయ సంచాలకులుపెస్టిసైడ్ టెస్టింగ్ ల్యాబ్ రాజేంద్రనగర్ హైదరాబాద్ వారినివేదిక, వ్యవసాయ సంచాలకులు, హైదరాబాద్ వారిఉత్తర్వులు అనుసరించి అబామెక్టిన్1.9ఈసీవిత్ యాక్టివ్ ఇంగ్రిడియంట్స్ 1.57 (అబెక్ట్స్) బ్యాచ్ నెంబర్ ఎఎబి 2409002 గల పురుగు మందు తప్పుగా బ్రాండ్ చేయబడినదిగానిరూపితమైనది. కావున ఇట్టి బ్యాచ్ పురుగుమందును కొనుగోలు చేయవద్దని రైతులకు జిల్లా వ్యవసాయ శాఖాధికారి సక్రియ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**పెబ్బేర్ జనవరి7 ప్రభాతవార్త:** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయనిధి నుంచి శాఖపూర్ గ్రామానికి చెందిన ప్రత్యూష, మోడల త్రివేణి,కి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. త్వరలో ఇందిరమ్మ గృహాలను రాజకీయ పార్టీలకు అతీతంగా నిరుపేదలకు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు న్యాయవాది కావలి గోవింద్, రామకృష్ణ, శ్యాంకుమార్, గుర్రం సహదేవుడు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన నాయి బ్రాహ్మణ సేవ సంఘం కార్యవర్గం ఎన్నిక

**పెబ్బేరు జనవరి 7 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణం నందు జరిగిన నాయి బ్రాహ్మణ సేవ సంఘం ఎన్నికలలో పెబ్బేరు, శ్రీరంగాపూర్ ఉమ్మడి మండల అధ్యక్షులు గా నారాయణదాస్ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సదుర్ల సురేష్ గెలుపొందడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, ఉమ్మడి మండల నాయి బ్రాహ్మణ సేవ సంఘం సభ్యులు వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. బాలకృష్ణ మాట్లాడుతూ నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నాయి బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారి సమస్య కోసం నిరంతరం కృషి చేస్తానని వారు ఒక ప్రకటనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఉమ్మడి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## పారిశుద్ధ్య కార్మికుడు మృతి

**ఖిల్లాఘణపురం జనవరి 7 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్మికుడు నేతరి హనుమంతు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ వెంకటరమణ మృతుడి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి ఆదుకునే మాజీ సర్పంచ్ కు రుణపడి ఉంటామని పరిశుద్ధ కార్మికులు తెలియజేశారు.

## 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును పొందాలి

**నారాయణపేట టౌన్, జనవరి7 ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని దామరగిద్ద మండలం ప్రత్యేక అధికారి జిల్లా డిప్యూటీ సీఈవో జ్యోతి అన్నారు. మంగళవారం దామరగిద్ద మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామం హైస్కూల్లో ఓటు హక్కు సద్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేలా విద్యార్థులు తెలియజేయాలన్నారు. ఓటు హక్కు ఉపయోగం గురించి విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పథకాన్ని నాణ్యతతో మెనూ ప్రకారం అందించాలని వంట నిర్వాహకులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనంచేశారు. మండల ఎంపిఓ ఉదయ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి కనకప్ప, బిఎల్ఓ మహమ్మద్ రఫీ, జడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఆశన్నతోటి సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

## జింకలను తరలించాలని అటవీశాఖ అధికారికి వినతి

**చిన్నంబావి, జనవరి7 ప్రభాతవార్త:** చిన్నంబావి మండల పరిధిలోని కృష్ణానది తీర ప్రాంత గ్రామాలలో కొప్పునూరు, అయ్యవారిపల్లి, కాలూరు, చెల్లపాడు, వెల్టూరు, చిన్నమారూర్, పెద్ద మారూర్ గ్రామాలలో కృష్ణ జింకలు వేల సంఖ్యలో సంచరిస్తూ రైతుల పంట పొలాలను పాడు చేస్తున్నాయని ఆ జింకలను ఇతర ప్రాంతాలకు తరలించాలని మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకుపోగా, ఆయన జిల్లా అటవీ శాఖ అధికారులకు ఆదేశించి లేఖను పంపించారు. పంపిన లేఖను జిల్లా అటవీ శాఖ అధికారికి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేజరెడ్డి, బిచుపల్లి యాదవ్, వడ్డేమాన్ బిచ్చన్న అందజేశారు. కృష్ణానది పరివాహక పరిధిలోని భూములలోనివివిధ రకాల పంటలలో జింకలు తిరుగుతువిపరీతంగా నష్టం చేస్తున్నాయని, రైతులు పండించిన పంటలు జింకలు తొక్కడం, తినడం వలన రైతులు వెల రూపాయలు నష్టపోతున్నారని వాళ్ల తెలియజేశారు. జింకలను ఇతర ప్రాంతాలకు తరలించాలని కోరారు.

## మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన కృష్ణ

**కృష్ణ, జనవరి7 ప్రభాతవార్త :** మండల కాంగ్రెస్ నాయకులు తంగిడి నాగరాజును కర్ణాటక రాష్ట్ర కురువ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలో కర్ణాటక రాష్ట్ర యాదగిరి జిల్లా కురువ సంఘ జిల్లా అధ్యక్షులు ఐకూర్ మల్లన్న, ఇతర నాయకులు మక్తల్ మార్కెట్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన తంగిడి నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా పూలమాలతో సత్కరించారు. అనంతరం మండల నాయకులు కర్ణాటక కురువ సంఘ నాయకులను అభినందించారు.

## గెస్ట్ లెక్చరర్స్‌లకు 5 నెలలగా అందని వేత్తనాలు

**ఇటిక్యాల, జనవరి 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో గెస్ట్ లెక్చరర్స్‌గా పనిచేస్తున్న 1940 మంది వేతనాలు గత 5 నెలలుగా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సక్రమంగా నెల నెల వేతనాలు రాక ఆ కుటుంబాలలో దసరా, దీపావళి, క్రిస్మస్ పండుగలు చేసుకోలేక పండగ అనేది ఆ కుటుంబాలలో కనిపించలేదని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారికి జీతాలు చెల్లించాలని గెస్ట్ లెక్చరర్ అసోసియేషన్ కన్వీనర్ గద్వాల జిల్లా అతిథి అధ్యాపకులు రాముడు ప్రభుత్వాన్ని కోరారు. వీరు దినసరి కూలీలుగా సంవత్సరంలో 6 నెలలే పని చేస్తున్నారు కానీ సంవత్సరం పొడవునా పనిచేసినా వారి కష్టానికి తగిన ప్రతిఫలం లేకుండా పోతుందని అంతేగాక చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకు రావడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అందువల్ల వారి కుటుంబాలలో జీతాలు రాక అప్పుల పాలవుతున్నారని పాల బిల్లు, కరెంట్ బిల్లు, ఇంటికి రాయి, పిల్లల ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న వీరికి ఎలాంటి ప్రయోజనం జరగడం లేదని గత ప్రభుత్వం కన్నా ఘోరంగా ప్రస్తుత ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరు అత్యంత బాధాకరమని అతిథి అధ్యాపకులను పట్టించుకోకపోవడం శోచనీయమని కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో జీతాలు చెల్లించి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న గెస్ట్ లెక్చరర్స్ కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిథి అధ్యాపకులు అందరూ ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారని ఈ ప్రజా ప్రభుత్వము చొరవ తీసుకొని సకాలంలో జీతాలు చెల్లించాలని గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ కన్వీనర్, గద్వాల జిల్లా అతిథి అధ్యాపకులు రాములు ప్రభుత్వాన్ని కోరారు.

## ఎలక్ట్రికల్ స్కూటీని ఢీ కొన్న లారీ : వ్యక్తి మృతి

**మూసాపేట,జనవరి7 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కొమిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఎన్‌హెచ్ 44 రోడ్డుపై ఎలక్ట్రికల్ స్కూటీ పై ముష్టి శివనారాయణ (65) వనపర్తి గ్రామానికి చెందిన అతను మహబూబ్‌నగర్ నుండి వనపర్తి వెళ్తుండగా కర్నూల్ వైపు వెళ్తున్న లారీ కెఎ 06 ఎఎ 5556 నెంబర్ గల లారీ వెనకాల నుండి స్కూటీ ఢీ కొట్టింది. ప్రమాదంలో లారీ కింద పడి వ్యక్తి అక్కడికక్కడే చనిపోయాడు. ఘటన స్థలాన్ని చేరుకున్నమూసాపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ ములకలపల్లి వేణు శవాన్ని పంచనామా నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లారీ పై కేసు నమోదు చేసుకొని లారీని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు.

## సమాజ హక్కులు, చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

◆ జిల్లా లీగల్ సర్వీస్ అధికారి ఇందిర

**నవాబుపేట, జనవరి 7 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థులకు చట్టాలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ అధికారులు సీనియర్ సివిల్ జడ్జి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి బాలికలకు చట్టాలపై బాల్యం నుంచే అవగాహన ప్రతి విద్యార్థి చట్టాలకు లోబడి ఉండాలని సమాజానికి ఎలాంటి ఆటంకం కలిగించకుండా విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, జీవితంలో మంచి నైపుణ్యంతో విలువలతో కూడిన సమాజం ఏర్పాటు చేసేలా నేటి బాలలే రేపటి పౌరులుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. అలాగే నేరాలపై చట్టాల గురించి హక్కుల గురించి పూర్తిగా అవగాహన ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాగ్యనాయక్, ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కోసమే కార్డెన్ సెర్చ్

## -35 వాహనాలు, మద్యం సీజ్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 7 ప్రభాతవార్త:** ప్రజలకు, మెరుగైన భద్రత కల్పించడం కోసమే కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నామని అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ అన్నారు. జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రంగనాథ్ ఆదేశాల మేరకు వెల్దండ మండల పరిధిలోని, ఎంజి కాలనీ తండాలో సోమవారం జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు, సిఐ విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఏకాలంలో పోలీసులు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు కార్డెన్ అండ్ సెర్చ్‌లో భాగంగా 150 గృహలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని 35 వాహనాలు, 20,500 రూపాయల విలువ గల మద్యాన్ని సీజ్ చేశారు. గ్రామస్తులు అందరితో సమావేశమై అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుడు నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు రాయడానికి రాకుంటే పోలీస్ స్టేషన్లోనే పోలీసులకు జరిగిన విషయం చెపితే పోలీసే ఫిర్యాదు రాస్తారని ఒక్కరికి ఒక రూపాయి చెల్లించిన అవసరం లేదు, అసాంఘిక శక్తుల పట్ల ఉక్కు పాదం మోపుతామని అసాంఘిక కార్యక్రమాలు జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, చట్టా వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదని సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్దీసైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఇటీవల కాలంలో బ్యాంకు అధికారుల పేరిట ఫోన్ చేసి వివరాల అడుగుతున్నారని ఓటిపి చెప్పిన వెంటనే బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు మాయం అవుతున్నాయి. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చు నేరస్తులను పట్టుకోవడం కూడా సులభం అవుతుంది. యువత డ్రగ్స్ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మహిళలకు రక్షణ కల్పించడానికి షిటీంను ఏర్పాటు చేసుకున్నారు. గ్రామాలలో ఎవరైనాఅపరిచితవ్యక్తులు కనబడినట్లైతే సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కురుమూర్తితో పాటు మరో 5 మంది ఎస్ఐలు, 70 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తా

## - ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి



ఎమ్మెల్సీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి7 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్‌లోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డికినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలమొక్కను అందించారు. అనంతరం కళాశాల అడ్మిషన్ల ప్రచారానికి రూపొందించిన పాకెట్ క్యాలెండర్‌ను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రిన్సిపల్ మరియు అధ్యాపకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, కళాశాల సౌకర్యాలు మరియు విద్యార్థులకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలుగా సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధమని చెప్పారు. ఏమైనా కళాశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అందుకు సంబంధించి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం.అంజయ్య, తివీ నిజాముద్దీన్, అధ్యాపకులు కోదండరాములు, ఉమాదేవి, దశరథం, ముజఫర్, రాఘవేందర్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పేదల పాలిట వరం

## - నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 7 ప్రభాతవార్త:** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పేదింటి ఆడబిడ్డల పాలిట వరమని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్‌కర్నూల్ మరియు తెల్కపల్లి మండలాల సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ చెక్కులు పంపిణీ చేశామనని, త్వరలోనే రైతు భరోసా కింద రైతులకి డబ్బులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీచైర్మన్ రమణరావు, పట్టణ కౌన్సిలర్స్, నాయకులు, తదితరులు, అధికారులు కూడా పాల్గొన్నారు.

# విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు

◆ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**వనపర్తి టౌన్ జనవరి 7 ప్రభాతవార్త :** మార్చిలో జరగనున్న పదో తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యాశాఖ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పదవ తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలో ప్రభుత్వ విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జనవరి 10 లోపు అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో సిలబస్ పూర్తి చేయాలన్నారు. సంక్రాంతి పండగ అనంతరం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల వారీగా విద్యార్థులు ఏసబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గుర్తించి ఆయా విషయాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, ఆ ప్రకారం చెప్పారు. ప్రధానోపాధ్యాయులు కూడా నిత్యం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల భవితకు తొలిమెట్టు



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి7 ప్రభాతవార్త:** విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల భవితకు తొలిమెట్టని డాక్టర్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నూతన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచాక ప్రతి కార్యక్రమానికి హాజరవుతున్నానని అన్నారు. స్కూళ్లకు వెళ్తేనే సమస్యలు తెలుస్తాయని ప్రతి పాఠశాలను పరిశీలిస్తున్నాని. త్వరలో ప్రభుత్వం ద్వారా, సీఎస్ఆర్ సహకారంతో స్కూళ్లకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటా మరియు కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ గ్రామీణ ప్రాంత పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పెండింగ్ బిల్లుల మంజూరు చేయించడం జరుగుతుంది అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నా తన సహకారం ఉంటుంది అన్నారు. విద్యార్థులకు మంచి భోజనం అందించేందుకు సీఎం డైట్ ఛార్జీలు పెంచారని అన్నారు. త్వరలో గుడిపల్లివనపట్ల రోడ్డు చేవడతామన్నారు. పాఠశాలకు కావాల్సిన అందరు ఉపాధ్యాయులను నియమించామన్నారు. విద్యార్థులు ఇంజనీయర్, డాక్టర్లు, కలెక్టర్లు కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపర్చేందుకు అవసరమైన సహకారం ఎల్లప్పుడు అందిస్తానని వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ రమణారావు, ఎంపీడీఓ కోటేశ్వర్, ఎంఈఓ భాస్కర్ రెడ్డి, క్లస్టర్ హెడ్మాస్టర్ కుర్మయ్య, పాఠశాల హెచ్ఎం మహేశ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**వెల్దండ, జనవరి7 ప్రభాతవార్త:** జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడపబడుతున్న 108 అంబులెన్స్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్ పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లోని వివిధ రకాల పరికరాలు మరియు వాటి పనితీరును మందులు, రికార్డులను పరిశీలించారు. కాల్‌సెంటర్ నుంచి ఎమర్జెన్సీ కేసు వచ్చిన వెంబడి సిబ్బంది అప్రమత్తంగా ఉండి వెంటనే బయలుదేరి బాధితులను ప్రమాదస్థలి నుంచి ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎవరికైనా ఎమర్జెన్సీ ఉన్నచో 108 నెంబర్‌కు కాల్ చేసి ఉచితంగా అంబులెన్స్ సదుపాయాన్ని పొందగలరని, అనవసరంగా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి డబ్బులను వృధా చేసుకోవద్దు. జిల్లా ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌రవి, మల్లేష్, పైలెట్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## నేడు దేవరకద్రకు ఎమ్మెల్యే రాక

**దేవరకద్ర, జనవరి7 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గం కేంద్రానికి బుధవారం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి వస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇంటి నమూనా భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేస్తున్నట్లు వారు తెలిపారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో రావాలని కోరారు.

## ప్రభుత్వ విద్యా రంగాన్ని రక్షించుకోవాలి

టిఎస్.యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య

**పీపనగండ్ల జనవరి 7 ప్రభాతవార్త:** ప్రభుత్వ విద్యా రంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిఎస్.యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య అన్నారు మంగళవారం పీపనగండ్ల మండల వనరుల కేంద్రం దగ్గర 2025 సంవత్సరపు నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఎంఈఓ నరసింహ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు భాను ప్రకాష్, పి. శ్రీనివాస్ తో పాటు కలిసి డైరీ, క్యాలెండర్స్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మిగిలిపోయిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, తద్వారా నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన 4 పెండింగ్ డిఎలను, పిఆర్సీని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్‌జిల్లా కార్యదర్శి బక్కన్న, శ్రీనివాసులు, మండల అధ్యక్ష కార్యదర్శులు బడికల రామచంద్రయ్య, వి.స్వామి, సీనియర్ నాయకులు జితేందర్ గౌడ్, కృష్ణయ్య ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం, సాయిలత ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం, శ్రీలత, కవిత, దేవేందర్, సురేష్ ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో బ్యాంకు స్థలం సర్వే

**వెల్దండ, జనవరి 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెర్కూర్ గ్రామంలో ఉన్న సింగిల్ విండో కార్యాలయానికి 1985లో గ్రామానికి చెందిన ధ్యాప సర్వారెడ్డి 523/ఆ/2 లో 10 గుంటల భూమిని అప్పట్లో బ్యాంకుకు విక్రయించినాడు. ఖాళీగా ఉన్న స్థలంలో మాకు 4 గంటల భూమి ఉందని, సర్వారెడ్డి మనవండ్లు ధ్యాప నవీన్‌రెడ్డి, నాగార్జునరెడ్డిలు సిమెంట్ కడ్డీలను ఈ మధ్యకాలంలో బర్కత్‌పల్లి వెళ్లే రహదారి పక్కన ఉన్న స్థలంలో కడీలను పాతినారు. విషయం తెలుసుకున్న సింగిల్ విండో అధికారులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా సోమవారం సర్వేచేపట్టినారు. బ్యాంకుకు సంబంధించిన 10 గుంటల పొలము పోగా కేవలం ఒక గుంటన్నర మాత్రమే మిగిలి ఉన్నదని నిర్ధారించారు. రెవెన్యూ సర్వే అధికారులు మొత్తం సర్వే నెంబరు కొలిస్తే మాత్రమే పూర్తిగా తెలుస్తుందని తెలిపారు. అప్పటివరకు ఈస్థలం వద్దకు రావద్దని ఖడీలు పాతిన వారికి తెలియజేశారు. పాతిన సిమెంట్ కడీలను తొలగించారు కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవో, శ్రీనివాసు, వెంకట్ రెడ్డి ఉన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**కల్వకుర్తి, జనవరి 7 ప్రభాతవార్త:** కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాచూర్ గ్రామానికి బీటీ రోడ్ మంజూరు చేసినందుకు రాచురు గ్రామస్తులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని శాలువా కప్పి సన్మానం చేసి ధన్యవాదములు తెలిపారు. ఎన్నో దశాబ్దాల కళను సాకారం చేసినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యేకురుణపడి ఉంటామన్నారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలోమాజీ ఎంపీటీసీ హరికిషన్‌నాయక్, నాయకులు పడకంటి వెంకటేష్, గుత్తి చంద్రశేఖర్, సతీష్ పాల్గొన్నారు.

## రైతు భరోసా ఎకరాకు 15000 ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

**కల్వకుర్తి, జనవరి7 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 6 గ్యారంటీలలో భాగంగా రైతులకు రైతు భరోసా క్రింద సంవత్సరానికి ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఎకరాకు రూ.12,000 ఇస్తామని చెప్పడం చూస్తే ఒకరకంగా రైతులను మోసం చేసినట్లేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని రైతులందరికీ రుణమాఫీ చేశాము అని చెప్పుకుంటున్నటువంటి ప్రభుత్వం ఎక్కడ కూడా రూ.2 లక్షల వరకు ఉన్న రైతులకు ఎవరికి రుణమాఫీ కాలేదని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్డీవో శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా రూ.2 లక్షల వరకు రైతులందరికీ రుణమాఫీ చేయాలని, రైతు భరోస కిందసంవత్సరానికి ఎకరాకు రూ.15 000 ఇవ్వాలని డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. లేదంటే రాబోయే రోజుల్లో రైతుల తరఫున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.ఆంజనేయులు, డి.ఆంజనేయులు, జిల్లా నాయకులు పరశురాములు, బాల్‌రెడ్డి, కిషోర్, బాలస్వామి, జమాలుద్దీన్, రామకృష్ణ, అశోక్, చెన్నయ్య, భీమ్రాజ్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనల పట్ల విద్యార్థులకు అవగాహన

**కల్వకుర్తి, జనవరి 7 ప్రభాతవార్త:** రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి అని కల్వకుర్తి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. జాతీయ భద్రత మాస ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని విసడమ్ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు 18 ఏళ్లు నిండగానే విధిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని ఆయన సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని వారికి సూచించారు. రోడ్డు భద్రత నియమాలను, ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన సందర్భంగా పేర్కొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలి

**నారాయణపేట టౌన్, జనవరి7 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని జిల్లా నాయకులుగౌస్ వెంకటేష్‌అన్నారు. మంగళవారం నారాయణపేట మండలం జాజాపూర్ హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనపేరుతో ఏర్పడినకాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకుండా ఉండడంతో కొంతమంది విద్యార్థులుఇంటి నుంచి టిఫిన్ బాక్సులు కట్టుకుని వచ్చే పరిస్థితి ఉంది. వంట వర్కర్లను అడిగితే మాకు బిల్లులు రావడం లేదుఅన్నారు. ఇప్పటికే చాలా అప్పులు చేసి విద్యార్థులకు భోజనాన్ని పెడుతున్నామని వాళ్ళ కష్టాలు చెప్పుకొచ్చారు. ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో గుడ్లు పెట్టకుండా నడిపిస్తున్నదని అందుకని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి విద్యార్థుల సమస్యలనుఅలాగే వర్కర్లసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి స్థానిక తహసిల్దార్ కార్యాలయం, కలెక్టర్, ఎమ్మెల్యేకార్యాలయాలనుముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, సాగర్, నరేష్ తదితరులు ఉన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**నారాయణపేట టౌన్, జనవరి7 ప్రభాతవార్త:** ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా ట్రైనీ కలెక్టర్ గరిమనరుల ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 15వ జాతీయ ఓటర్ దినోత్సవం పై సమీక్ష నిర్వహించారు. నొ థింగ్ లైక్ వోటింగ్ ఐ ఓటు ఫర్ టుడే అనే విధంగా పండుగ వాతావరణంలో కార్యక్రమం చేపట్టాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. 40 పోలింగ్ స్టేషన్లో 40 మంది బిఎల్వోలు ప్రతి పోలింగ్ స్టేషన్లో ప్రతి వార్డులో ర్యాలీ నిర్వహించాలన్నారు. అలాగే మండల స్థాయి, జిల్లా స్థాయిలో ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ర్యాలీ అనంతరం ప్రతిజ్ఞ ఉంటుందని తెలిపారు. ఎపిక్ కార్డు పంపిణీ, పోస్టర్, బ్యానర్లు ఏర్పాటుచేయడం గ్రామపంచాయతీలలో టామ్ టామ్ చేయించి ఓటర్స్‌డే గురించి తెలపాలన్నారు. పాఠశాల, కళాశాల స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించాలన్నారు. రంగోలి, ర్యాలీలు నిర్వహించి వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్, డీఈవో, డిఐఈఓ, డిపిఆర్ఓ, డిప్యూటీ సీఈవో, ప్రిన్సిపాళ్లు, తాసిల్దారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శనగ కట్ట చెరువుపై సంత బజారు ఏర్పాటు చేయండి

**కొత్తకోట జనవరి 7 ప్రభాతవార్త:** అంబా భవాని దేవాలయం సమీపంలో ఉన్న శనగ చెరువు కట్టను వెడల్పు చేసి సంత బజారును ఏర్పాటు చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ కార్మిక సంఘాల నాయకులు కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. శనగ కట్ట చెరువుపై సంత బజారు ఏర్పాటు చేస్తే ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. సిసి రోడ్డు విద్యుత్ దీపాలు వేసి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమన్న, నర్సింలు, భాస్కరు, కృష్ణయ్య, బాలచందర్, లక్ష్మయ్య, నాగన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.